క్లుప్తంగా

ఏఐటీయూసీని ఆదరించండి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ

సత్తుపల్లిరూరల్: ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సింగరేణి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ అన్నారు. ఆదివారం సత్తుపల్లి బ్రాంచ్ కమిటీ, ఏఐటీయూసీ ముఖ్యకార్యకర్తల సమావేశం వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య అధ్యతన సత్తుపల్లి ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘాన్ని గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఫిట్ సెక్రటరీలు నర్సింహారావు, కిషోర్, రవి ప్రకాశ్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సుధాకర్ పాల్గొన్నారు.

స్వీట్లు పంపిణీ



క్రైస్తవులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న అలవాల కరుణాకర్

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని ఎన్టీఆర్‌నగర్ క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో ఆదివారం నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ ఆధ్వర్యాన సంఘస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో డాక్టర్ మట్టా రాగమయి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా సంఘస్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలవాల లక్ష్మి, నల్లగట్ల భాస్కర్‌రావు, ముకుందం, అనీల్, వెంకటేశ్వరరావు, దుర్గారావు, పుల్లారావు, నాగరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఇండెన్ గ్యాస్ నిర్వాహకులు వందనపు సత్యనారాయణ ఎన్నికయ్యారు. సత్తుపల్లిలో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి అధ్యక్షురాలిగా గుండు రేణుక, పట్టణ అధ్యక్షుడిగా సోమిశెట్టి శ్రీధర్, యువజన అధ్యక్షుడిగా చిట్లూరి నారాయణగుప్తా, పట్టణ యువజన అధ్యక్షుడిగా చవ్వా సన్ని, వాసవీక్లబ్ గ్రేటర్ అధ్యక్షుడిగా పసుమర్తి గోపాలరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు వనమా వాసు, గుడిమెట్ల గాంధీ, గంగిశెట్టి జగదీష్, మొరిశెట్టి సాంబ, నడిపల్లి లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రావు, గుండు ఉమామహేశ్వర్ రావు, ఏపూరి పురుషోత్తం పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

కారేపల్లి: చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. మాణికార్యం శివారు వడ్డెరగుంపుకు చెందిన తమ్మిశెట్టి భిక్షం (55)గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రోజురోజుకి ఆరోగ్యం క్షీణిస్తుండడంతో తట్టుకోలేక జీవితం మీద విరక్తి చెంది నవంబర్ 14న పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి కుమారుడు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామారావు తెలిపారు.

18న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం



దెందుకూరు శ్రీ సుబ్రహ్మణేశ్వరస్వామి

మధిర: మండలంలోని దెందుకూరు గ్రామంలో ఈ నెల 18వ తేదీన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి స్వామికి ప్రత్యేక అభిషేకములు, కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామి కల్యాణ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పేదలకు వరం 'ఆరోగ్యశ్రీ'



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు

వైరా: రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు వరమని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం ఆరు గ్యారంటీలలో సోనియాగాంధీ ప్రత్యేకించి పేదల సంక్షేమం కోసం పథకాన్ని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచేందుకు గ్యారంటీలలో చేర్చడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మొట్టమొదటి సారిగా వైరా వచ్చిన ఆయన ఆదివారం స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య పథకానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైందని, అటు తర్వాత పదేళ్ల పాటు సక్రమంగా అమలు కాలేదన్నారు. ఈ ప్రభుత్వం బాధ్యతాయుతంగా ఉంటుందని, అందరి ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి ప్రజలకు ఏది కావాలో అదే చేస్తామన్నారు. ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి.. నిధులు తీసుకొస్తానన్నారు. సగం రాష్ట్రం ఖమ్మం జిల్లాలోనే ఉందని, ఏది అడిగితే అది చేయడానికి ముగ్గురు త్రిమూర్తులు మంత్రులుగా ఉన్నారన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం వైరా నెమలి, పల్లిపాడు కొత్తగూడెం ప్రాంతాలకు బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు స్థానిక అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు బి.సత్యప్రసాద్, వైరా ఏసీపీ ఎంఏ రహమాన్, తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రారాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, దాసరి దానియేలు, మిట్టపల్లి నాగి, శీలం వెంకటనర్సిరెడ్డి, పాదిల హరినాథ్, పమ్మి అశోక్, ఏదునూరి సీతారాములు, కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లిరామారావు, దార్న రాజశేఖర్, తదితరులున్నారు

అతివేగం ప్రమాదకరం



కల్లూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు: అతివేగం ప్రమాదకరం.. హెల్మెట్ ధరించండి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఆదివారం కల్లూరులోని కృష్ణాయార్డ్‌లో రవాణాశాఖ సత్తుపల్లి యూనిట్ ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు-నివారణ చర్యలు, పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంవీఐ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని మనం రక్షిస్తే, అది మనల్ని రక్షిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (శివాలయం) ఆవరణలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను వివరాలు అడిగి తెలుసుకుని.. అధికారులతో మాట్లాడారు. అనంతరం కల్లూరు ప్రభుత్వాస్పత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎమ్మెల్యే రాగమయి ప్రారంభించి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పేదవారి ఆరోగ్యభద్రత పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్‌డీఓ అశోక్‌చక్రవర్తి, రిటైర్డ్ ఎంఈఓ కాకర్ల రంగారావు, వేల్పుల కృష్ణయ్య, పస్తుమర్తి చందర్‌రావు, బొప్పన శ్రీనాథ్, నల్లగట్ల కిషోర్, లారి యూనియన్ అసోసియేషన్ నాయకులు నరసింహారావు, ఉస్మాన్, శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ ఆత్మడైరెక్టర్ నున్నా రామకృష్ణ, మాజీ ఎంపీపీ అత్తునూరి రంగారెడ్డి, పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, నోటి కృష్ణారెడ్డి, ఉబ్బన శ్రీను, ఆళ్లకుంట నరసింహారావు, కత్తి కృష్ణారెడ్డి, పెద్దబోయిన నరసింహారావు, బుర్రి వీరయ్య, రంగు లక్ష్మణరావు, ఏఓ ఎం.రూప, ఏఈఓలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రులకు ఘన స్వాగతం



వైరా: ముగ్గురు మంత్రులను గజమాలతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైరా/ఏన్కూరు/తల్లాడ: తెలంగాణ మంత్రులుగా ప్రమాణ స్వీకార అనంతరం తొలిసారి జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు వైరా, ఏన్కూరు, తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముగ్గురు మంత్రులను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు అభివాదం చేశారు. జై కాంగ్రెస్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక వచ్చేందుకు కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పని చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, దార్న శేఖర్, సీతారాములు, దానియేలు, పణితి శ్రీను, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు వెంకటేశ్వరరావు, రమేష్, కేశవరెడ్డి, హరీష్‌రెడ్డి, యాకూబ్ పాషా, నాగుల్‌మీరా, రమణ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

జమలాపురం ఆలయానికి పాదయాత్ర



ఆలయానికి పాదయాత్రగా వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

మధిర: మండలంలోని నాగవరప్పాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం పాదయాత్ర చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అసెంబ్లీ ఎన్నికల్లో భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు విజయం సాధించాలని ఎన్నికల ముందు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్కుకున్నారు. దీనితో జమలాపురం ఆలయానికి పాదయాత్ర ద్వారా చేరుకుని మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ చావలి రామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరుబోయిన కృష్ణ, వినోద్, జడ నాగరాజు, ముచ్చు నాగేశ్వరరావు, కోట అచ్చయ్య, మోదుగు వెంకటేశ్వరరావు, కాలసాని హనుమంతురావు, తోక సురేష్, నామా వీరయ్య, కోట కాటమరాజు, బీమనబోయిన వెంకటనర్సయ్య, చావలి బాలరాజు, తోక గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్కూర్‌లో ఉద్రిక్తత



అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు

మధిర: మధిరలోని ఆత్కూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం ఉద్రిక్తత నెలకొంది. ఆత్కూర్ క్రాస్‌రోడ్డులోని అబ్బూరి సర్కిల్ పేరును తొలగించేందుకు వచ్చిన ఆర్‌అండ్‌బీ అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో అధికారులతో గ్రామస్తులు వాగ్వాదానికి దిగటంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఉన్నత లక్ష్యంతో చదవండి



మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌కె ఆయేషా సరీన్

సత్తుపల్లిటౌన్: లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే భవిష్యత్‌లో ఉన్నత స్థాయిని సాధించగలరని జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌కె ఆయేషా సరీన్ అన్నారు. సత్తుపల్లిలోని ప్రభుత్వ ఎస్టీ బాలికల కళాశాల హాస్టల్‌లో ఆదివారం మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు హక్కులు తెలుసుకోవాలని సూచించారు. ఎవరితోనైనా బాలికలకు ఇబ్బంది కలిగితే పోలీసులకు, షీటీమ్స్, న్యాయ సేవాధికార సంస్థలకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మైనర్ బాలికలకు ఫోక్సోచట్టం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమాధికారిణి టి.మాధవి, న్యాయవాదులు అరుణకుమారి, వెంకటేశ్వరరావు, భాస్కర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గిరిజనులకు కృత్రిమ చేతులు పంపిణీ





కృత్రిమ చేతితో బానోత్ శ్రీరామ్, ఏర్పా సుశీల

కారేపల్లి: ఎల్లెన్ మెడోస్ ప్రోస్తెటిక్ హ్యాండ్ ఫౌండేషన్ సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యాన ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన శిబిరంలో కారేపల్లి మండలానికి చెందిన ఇద్దరు గిరిజనులకు కృత్రిమ చేతులను అందజేశారు. మండలంలోని అప్పాయిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి మహిళా ఏర్పా సుశీల గత పదేండ్ల కింద రైలు ప్రమాదంలో తన చేతిని కోల్పోగా.. బిక్యాతండకు చెందిన బానోత్ శ్రీరామ్ అనే బాలుడు రెండేళ్ల క్రిందట విద్యుత్ షాక్ వలన చేతిని కోల్పోయాడు. ఇద్దరు తమ దైనందిన కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎస్సై పుష్పాల రామారావు మంగళగిరి ప్రతినిధులను సంప్రదించి ఇద్దరు గిరిజనులకు అమెరికా నుంచి దిగుమతిచేసిన ఎల్ఎన్4 కృత్రిమ చేతులను అందించారు. అందుకు వారికి వాహన సదుపాయాన్ని కూడా కల్పించాడు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు, రోటరీ క్లబ్ వారికి గిరిజన కుటుంబాలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ



బ్రాంచ్ మెడల్ సాధించిన మేడేపల్లి విద్యార్థినులు

ముదిగొండ: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో మండలంలోని మేడేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల పీఈటీ బియ్యని కృష్ణయ్య తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న అండర్17 బాలబాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఖమ్మం జిల్లా నుంచి పి.యామిని, ఎం.యువవర్షిణి, బి.కావ్య లు ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రాంచ్ మెడల్స్ సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్ సామినేని రమేష్ తదితరులు అభినందించారు.

ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి

నగర సంకీర్తన, అన్నదానం



తల్లాడ: మల్లవరంలో పూజలు చేస్తున్న అయ్యప్ప మాలధారులు



కారేపల్లి: పూజలు చేస్తున్న ఐఆర్ఎస్ జీవన్‌లాల్

తల్లాడ/కారేపల్లి: తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి మాలధారుల ఇరుముడి కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకుడు కంచెల సతీష్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ నిర్వహించి 50 మంది అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. అనంతరం ఇరుముడి ధరించిన అయ్యప్ప స్వాములు గ్రామంలో సాయంత్రం వేళ నగర సంకీర్తన నిర్వహించారు. అదే విధంగా కారేపల్లిలోని సాయిమందిరంలో మాలధారులు ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిపారు. శబరియాత్ర సందర్భంగా అయ్యప్ప ఇరుముడిని గురుస్వాములు పాలిక సారయ్య, గుగులోత్ రాందాస్, తేజావత్ శంకర్, కేతిమళ్ల శ్రీను, సంగు సాయి, పాలిక శ్రీను ఆధ్వార్యాన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ హాజరై పీఠం వద్ద పూజలు నిర్వహించి అయ్యప్పల ఆశీస్సులను తీసుకున్నారు. ఇరుముడి కార్యక్రమానికి భారీగా హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప శరణుఘోషతో ఆలయాలు మారుమోగాయి. ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉమాశంకర్, సత్యనారాయణ, ఐలయ్య, కిషోర్, హనీఫ్, అజ్మీర బిచ్చానాయక్, నరేష్, కృష్ణ, కోటి, రాము తదితరులు పాల్గొన్నారు.

తనికెళ్లలో వైభవంగా మహా పడిపూజ



పడిపూజకు హాజరైన భక్తులు (ఇన్‌సెట్) తనికెళ్ల శివాలయంలో ఏర్పాటు చేసిన భారీ సెట్టింగ్



పూజలు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు స్వామి కుటుంబ సభ్యులు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల శివాలయంలో శనివారం రాత్రి మహాపడి ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గూడె నాగేశ్వరరావు ఏర్పాటు చేసిన మహాపడి పూజకు అయ్యప్ప మాలధారులు హాజరై పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 270 మంది అయ్యప్ప మాలధరించి శివాలయంలో ఒకే పీఠం ఏర్పాటు చేసుకుని పూజలు నిర్వహిస్తున్నారు. ఈ పూజలో అయ్యప్ప స్వామి పూజా మందిర నిర్మాణ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్దమళ్ల శ్రీను గురుస్వామి నేతృత్వంలో పలువురు గురుస్వాములు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలధారులు, వారి బంధువులు, మిత్రుల జయ జయ ధ్వానాల మధ్య శివాలయం హోరెత్తింది.

ముగిసిన క్రీడా శిక్షణా శిబిరం





జాతీయస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైన బాలుర జట్టు, బాలికల జట్టు

కల్లూరు: కల్లూరులో ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు జరిగిన 33వ జాతీయస్థాయి ఖోఖో క్రీడా శిక్షణా శిబిరం ఆదివారం ముగిసింది. శిబిరంలో 15 మంది బాలురు, 15 మంది బాలికలను రెండు జట్లుగా విభజించి ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రం తరపున కర్నాటక రాష్ట్రం బెంగుళూరులో టిప్పెట్‌లో ఈ నెల 13 నుంచి 17 వరకు జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొనున్నారు. తెలంగాణా రాష్ట్ర కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతికృష్ణమూర్తి ఆధ్వర్యంలో జాతీయస్థాయి క్రీడలలో పాల్గొంటారు. క్రీడాకారులకు ట్రాక్ షూట్స్, షూస్ అందించారు. చేయూత ట్రస్ట్ నిర్వాహకులు గూడూరు కోటిరెడ్డి రూ.35 వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో ఖోఖో జిల్లా అసోసియేషన్ కోశాధికారి చేరుపల్లి శ్రీహరి, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్య, ఖోఖో శిక్షకులు తిరుమల, వెంకటేష్, దుర్గారెడ్డి, మాధవి, క్యాంప్ ఇన్‌చార్జ్ కంద్రాతి రాధాకృష్ణ, గూడూరు సత్యనారాయణరెడ్డి, శిక్షణా శిబిరం విజయవంతానికి సహకరించిన వీజీఎఫ్ ట్రస్ట్ నిర్వాహకులు, చేయూత ట్రస్ట్ నిర్వాహకులు, ఆళ్ళ రంగారావువ, గూడూరు కోటిరెడ్డి, చావా నాగమల్లేశ్వరి, ఎం శిరీష, ప్రతిభ విద్యాసంస్థల నిర్వాహకులు లక్కినేని ప్రసాద్‌లకు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

కార్తీక వనభోజనాలు



మాట్లాడుతున్న ప్రధాన అర్చకుడు వాసుదేవాచార్యులు



చింతకాని: ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనాలు చేస్తున్న విద్యార్థులు



సత్తుపల్లిటౌన్: మాట్లాడుతున్న బ్రాహ్మణసంఘం నాయకులు



సత్తుపల్లిటౌన్: ఆర్యవైశ్య వనసమారాధనలో భోజనాలు చేస్తున్న మహిళలు

సత్తుపల్లిటౌన్: కార్తీకమాసం ఆదివారం కావటంతో సత్తుపల్లిలోని మామిడితోటలు కార్తీక వనభోజనాలతో సందడిగా మారాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో సరదాగా గడిపారు. సామూహిక వన భోజనాలు నిర్వహించారు. వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

మున్నూరు కాపు వనసమారాధన..

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలోని మామిడితోటలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా మండలకేంద్రానికి చెందిన మున్నూరు కాపుల వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం మండల కమిటీ అధ్యక్షుడు కామిశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సూరంశెట్టి భాస్కరరావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ చిప్పా మధుసూధన్‌రావు, మాజీ జెడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు, నాయకులు లక్ష్మణరావు, ప్రవీణ్, వెంకటనర్సయ్య, తిరుపతిరావు తదితరులు హాజరై సంఘం పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. మండలస్థాయిలో మున్నూరు కాపు కల్యాణమండపం నిర్మాణం, దివంగత నేత వంగవీటి మోహన్‌రంగా విగ్రహ నిర్మాణం ఏర్పాటు చేయాలని తీర్మానాలు చేశారు. మహిళలు వన సమారాధన పూజలు చేశారు. సామూహిక వనభోజనాలు చేశారు. పిల్లలు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోటపాటి రంగారావు, వెర్రు వెంకట్రావు, మిర్యాల నాగేశ్వరరావు, గోగినేని సూర్యనారాయణ, ఆకుల నాగేశ్వరరావు, పుప్పాల మురార్జీ, బండ్ల ఆత్మ ప్రసాద్, మిర్యాల శ్యామ్‌ప్రసాద్, కూరెళ్ల శంకర్ తదితరులున్నారు.

జమలాపురంలో ఆర్యవైశ్యుల..

మండలంలోని జమలాపురం గ్రామంలో ఆర్యవైశ్యుల వన సమారాధన కార్యక్రమం ఆదివారం జరిగింది. పలువురు మహిళలు సాంప్రదాయబద్ధంగా కార్తీక మాస పూజలను నిర్వహించారు. ఒకచోట కూర్చుని భోజనాలు చేశారు. భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యాచరణను చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పరమేశ్వరరావు, పుల్లారావు, అశోక్‌కుమార్, ప్రసాద్, మురళీకృష్ణ, ఫణికుమార్ తదితరులు ఉన్నారు.

నాగులవంచలో విద్యార్థులు..

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామంలో శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు ఆదివారం వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గ్రామం చివరలో ఉన్నటువంటి మామిడితోటలో వనసమారాధనను నిర్వహించి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం విద్యాలయ ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్చకుల వనసమారాధన..

ముదిగొండ: కార్తికమాసం సందర్భంగా ముదిగొండలో ఆదివారం ఖమ్మం జిల్లాలోని అర్చకులు వన సమారాధన మహోత్సవం జరుపుకున్నారు. ధూప దీప నైవేద్య అర్చకులకు ప్రభుత్వం గుర్తింపునిచ్చేలా అర్చకులు ఐక్యమత్యంగా కలిసి కార్యక్రమాలు జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ముత్తారం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు బొర్రా వాసుదేవాచార్యులు, రొంపిచర్ల కిషోరాచార్యులు, మునగలేటి రమేష్‌శర్మ, అర్చకసంఘం నాయకులు, పాల్గొన్నారు.